సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 112 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 23.08.2025



4 లో



## నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

- విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పని సరి
- డీసీపీ రాజమహేంద్ర నాయక్

2 లో



## కాల్వ నీటిని వృథా చేయొద్దు

- జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్

3 లో

# బీసీ బిల్లుపై కేంద్రం రాజకీయం చేస్తోంది

- మంత్రి పొన్నం ప్రభాకర్
- పనుల జాతరన ప్రారంభం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** బీసీ బిల్లు విషయంలో కేంద్రమే రాజకీయం చేస్తుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం మల్లారంలో రూ.12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన, వీర్లగడ్డ తండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు కొత్తకొండ వీరభద్రుని దర్శించుకుని నక్షత్ర దీక్ష పరులతో హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ శర్మ స్వరపరిచిన నక్షత్ర దీక్షల పాటల సిడిని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కామారెడ్డి డిక్లరేషన్‌తో కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రామాణిక సర్వేలు నిర్వహించి సమగ్ర సమాచారాన్ని కంప్యూటర్లో క్రోడీకరించి కేబినెట్ ఆమోదింపజేసి శాసనసభలో బిల్లు రూపొందించేలా చేశామన్నారు. శాసనసభకు వచ్చిన బిల్లు విషయంలో బిజెపి మొదటి ఇచ్చిందని కానీ కేంద్రంలో ముస్లింలను సాకుగా చూపుతూ బీసీ బిల్లు విషయంలో నాన్చివేసే ధోరణి చూపెడుతుందని ఆయన విమర్శించారు. గవర్నర్ ఆమోదిస్తే ఇదివరకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే వారమని ఈ బిల్లు చేయబట్టే ఆలస్యం అవుతుందని ఆయన అన్నారు. కేంద్రం యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా చూపాలని ప్రయత్నం చేస్తుందని యూరియా ఇవ్వకుంటే రైతులకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు మండలాల్లో గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణకు 25 కోట్లు మంజూరైనట్లు రైతులు తక్షణమే భూసేకరణకు సపోర్ట్ చేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత తనదని ఆయన అన్నారు. దేవాదాల ద్వారా రైతులు కోరితే నీటిని అప్పటికప్పుడు ప్రతిసారి విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. హుస్నాబాద్ కు గుండెకాయ అయినా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేరేలా చేయాల్సిన బాధ్యత తన పైన ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికురాలని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, పోచంపల్లి రాజిరెడ్డి, పిడిశెట్టి కనకయ్య, వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

wanted

విలేకరులు కావలెను





మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# సిద్దులగుట్టలో మాజీ అర్చక కుటుంబం నిరసన

**బచ్చనపేట, మన చౌరాస్తా :** కొడవటూరు శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా మాజీ అర్చకులు సంగమేశ్వర్ కుటుంబ సభ్యులు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ అర్చకుడు సంగమేశ్వర్ కుమారుడు ఓంకార్ మాట్లాడుతూ తన తండ్రి 1987 నుంచి 1990 వరకు స్వామి వారి సన్నిధిలో ఉచితంగా అర్చక సేవలు చేశారు. అనంతరం 1991లో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నెలకు రూ.150 జీతంతో అర్చక ఉద్యోగంలో చేరారు. గత 33 సంవత్సరాలుగా నిరంతరం ఒక్కరే అర్చకుడిగా సేవలందించి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ఆయన పదవీ విరమణతో మా కుటుంబం జీవనాధారం లేక ఇబ్బందులు పడుతోందని తెలిపారు. అలాగే తాము ముగ్గురు కుమారులం, కానీ మాలో ఎవరికి కూడా ఈ దేవస్థానంలో ఉద్యోగం లేదు. ఇటీవల పరిచారక పోస్టుకు నోటిఫికేషన్ ఇచ్చినా, కొందరి కారణంగా దానిని నిలిపివేశారు. తాను ఇప్పటికే శాఖ నిర్వహించిన ప్రవేశ, వర, ప్రవర పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించానని పేర్కొన్నారు. అయినా ఉద్యోగం రాకపోవడం అన్యాయం అన్నారు. త్వరలో వయస్సు అర్హత కూడా దాటిపోతుంది. అర్హత ఉన్నప్పుడు ఉద్యోగం ఎందుకు ఇవ్వడం లేదని, తమకు పడని వ్యక్తులు నోటిఫికేషన్ నిలిపివేయడానికి హైకోర్టులో కేసు వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలా ఆలస్యం చేస్తే మా కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కుటుంబానికి న్యాయం జరిగే వరకు నిరసన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మఠం నందీశ్వర్, చంద్రప్రకాష్, చరణ్ కుమార్, కిషోర్, కోటేశ్వర్, సాయి, మహేష్, సంగమేశ్వర్, జగన్మాత, లీల, రేణుక, అంబిక, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.









# పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శుక్రవారం రఘునాథపల్లి పంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.రాంబాబుతో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొని పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గ్రామసభలో ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్ల కోసం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, ఎంసీసీ పనుల జాతరలో అర్హులైన వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జాబ్ కార్డు లేని వారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు పశువుల కొట్టాలు, మేకల షెడ్లు, చెక్ డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈ పనుల జాతర కార్యక్రమంలో మంజూరు పొందవచ్చునన్నారు. ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళా శక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్టవచ్చునని అన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని మంజూరు చేస్తామన్నారు. అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసి ఎక్కువ వేతనాలు పొందిన ఉపాధి హామీ కూలీలను, కార్మికులను అదనపు కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోదండరాం ఎంపీడీవో జి.శ్రీనివాసులు ఏపీఎం ఎల్ల స్వామి, ఏపీఓ బి.శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశాలు, సామాజిక సహాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక ఉత్సవాలను
# ప్రశాంతంగా జరుపుకోవాలి

- **వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**జనగామ, మనచ చౌరాస్తా :** జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. వినాయక చవితి నేపథ్యంలో శుక్రవారం జనగామలోని డీసీపీ కార్యాలయంలో హిందూ, ముస్లిం సంఘాల ప్రతినిధులతో పీఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ గణపతి మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించా లన్నారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. శాంతిభద్ర తల పరిరక్షణకు సహకరించాలన్నారు. ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేద న్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐలు దామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేణు, అబ్బయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** రైతు వేదికలో ఐఎఫ్ఎఫ్ఓ సంస్థ ప్రతినిధులు మరియు వ్యవసాయ అధికారులు నానో యూరియా, నానో డీఏపీ పంటలపై పిచికారి చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏడీఏ రాధిక, ఏవో వెంకట్ రావమ్మ, ఏఈవో భాస్కర్ రెడ్డి, ఏఈవో రవళి, కొమురవెల్లి మండల రైతులు, ప్రజా ప్రతినిధులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఇస్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఒక బస్తా యూరియా 45 కేజీ, ఒక నానో యూరియా 500 ఎంఎల్‌లో సమానమని, యూరియా బస్తా కోసం బారులు తీరి సమయం వృథా చేసుకోవడం కంటే ఒక్క 500 ఎంఎల్ నానో యూరియా వాడాలని, దీనిలో నైట్రోజన్ వృథా కాదని, లాభాల విషయంలో చూస్తే బస్తా కంటే బాటిల్ వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ అని తెలిపారు.





## చికెన్ సెంటర్ నిర్వాహకులపై
# డీఎల్పీవో ఆగ్రహం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** చికెన్ సెంటర్ నిర్వాహకులపై హన్మకొండ డీఎల్పీవో గంగాభవానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పల్లి మండలంలోని కొత్తకొండ చికెన్ సెంటర్లను సందర్శించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో నిర్వాహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటించని దుకాణాలకు జరిమాన విధించాలని, అదేవిధంగా షాపు లైసెన్స్ రద్దు చేసి కఠిన నియమాలు పాటించాలని ఆమె పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మండల వ్యాప్తంగా వివిధ చికెన్ సెంటర్లు వ్యర్ధాలను పూరి శివారు ప్రాంతాల్లో పారవేయడం, రోడ్డు కానుకుని వేయడంతో ప్రజలకు కంపు వాసన కొడుతున్నాయని ఫిర్యాదులు అందినట్లు అలా చేసిన దుకాణదారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. ఆమె వెంట ఎంపీఓ నాగరాజు, మండల ప్రత్యేక అధికారి అనసూయ, పంచాయత్ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# బీజేపీ నాయకులను అరెస్ట్



**చేర్యాల, మన చౌరాస్తా :** బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు కాంగ్రెస్ పాలన నుంచి హైదరాబాద్ పరిరక్షణకు 'సేవ్ హైదరాబాద్'కు పిలుపులో భాగంగా సచివాలయం ముట్టడికి వెళ్లకుండా శుక్రవారం రోజు బీజేపీ రూరల్ అండ్ అర్బన్ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, కర్క తిరుపతిరెడ్డి చేర్యాల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

# జనగామలో కారు బీభత్సం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో తవేరా కారు బీభత్సం సృష్టించింది. తహసీల్దార్ కార్యాలయం నుంచి గ్రెయిన్ మార్కెట్ వెళ్లేదారిలో కట్టెకోత మిషన్ల వద్ద అతివేగంగా కారు ఓ ఇంటి గేటును ఢీ కొట్టడంతో గేటు కూలి కృష్ణారెడ్డి అనే వ్యక్తిపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాల కృష్ణారెడ్డిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.








# కాల్వ నీటిని సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్
- బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**నర్మెట, మన చౌరాస్తా :** రైతులు కాల్వ నీటిని సద్వినియోగం చేసుకోవాలని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి జనగామ మండలంలో ఉన్న గ్రామాలకు అధికారులతో కలిసి సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు కాల్వల ద్వారా వచ్చే నీరు ప్రతి గ్రామ రైతులు క్రమ క్రమంగా వాడుకోవాలని, నీరు వృథా కాకుండా చూసుకోలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ కమలాకర్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బనోత్ బన్సి నాయక్, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, ఓబుల్ కేశ్వపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్



రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్, నికిల్, జయరాం , రమేష్, శ్రీను, నాయకులు బియ్య బీరయ్య, వాటర్ మాన్ కొమురెల్లి, రైతులు పాల్గొన్నారు.మండపం పర్మిషన్ ఉండాలన్నారు.

# మార్వాడి గో బ్యాక్ బంద్ విరమణ

**జనగామ, మన చౌరాస్తా :** ఓయూ జేఏసీ పిలుపునిచ్చిన మార్వాడి గో బ్యాక్ బంద్‌ను జనగామ విశ్వకర్మ , స్వర్ణ కార సంఘాలు మద్దతు తెలుపుతున్నామన్నారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బాహాటంగా బంద్‌ను విజయవంతం చేస్తామని చెప్పారు. కానీ శుక్రవారం బంద్‌ను స్వచ్ఛందంగా విరమించుకుని వ్యాపార సముదాయాలను తెరుచుకొని ఎవరి పనిలో వారు నిమగ్నమయ్యారు. సీఐలు దామోదర్ రెడ్డి, అబ్బయ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పాత బీట్ బజార్‌లో చర్యలు తీసుకున్నారు.




# గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గణేష్ నవ రాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ఏ విధంగా చేసుకోవాలని విషయాన్ని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వేడుకల్లో డీజేలు ఏర్పాటు చేయటానికి అనుమతి లేదన్నారు. నిబంధనలకు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎస్సై నరేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ మండలపై అవగాహన

**కొమురవెల్లి, మన చౌరాస్తా:** గణేష్ ఉత్సవాల దృష్ట్యా అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శుల, మండల రెవెన్యూ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి మండపానికి పర్మిషన్ ఉండాలన్నారు.



# 'గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా నూతన మద్యం పాలసీ'

**కొడకండ్ల, మన చౌరాస్తా :** గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా నూతన మద్యం పాలసీ ఉందని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య అన్నారు. కొడకండ్ల మండలం రామవరం గౌడ సంఘం కమిటీ హాల్ లో బొమ్మగాని వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుందని అన్నారు. 15 శాతం గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గౌడ్ లకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15 శాతం రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15 శాతం ఇచ్చారన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా రూ.4 వేలు ఇవ్వాలని, కల్లుగీత కార్మికులందరికీ వృత్తికి ఉపయోగ పడే మోటార్ సైకిల్ వాహనాలని ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు సంక్షేమానికి రూ.5 కోట్లు కేటాయించి, టాడి కార్పొరేషన్ ని సమర్థవతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి, మండల గౌరవ అధ్యక్షుడు దేశ గాని శ్రీశైలం, కార్యదర్శి పనస రాములు, టీసీఎస్ అధ్యక్షులు గుండెబోయిన ఉప్పలయ్య, నర్మెట రాములు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్‌కు అభినందనల వెల్లువ

'పునాది రాళ్లు' చిత్రంతో తన కెరీర్‌కు పునాది వేసుకొని 'స్వయంకృషి'తో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. దీంతో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, అగ్ర కథనాయకులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని పంచుకుంటూ విషెస్ చెబుతున్నారు. 'హ్యాపీ బర్త్‌డే.. వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారు' అంటూ అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి డ్యాన్స్ చేస్తోన్న ఫొటోను పంచుకున్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు డియర్ చిరంజీవి. ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో చేసుకోవాలని కోరుకుంటున్నాను అంటూ వెంకటేశ్ విషెస్ తెలిపారు. చరిత్రలో చిరస్థాయిగా.. మా గుండెల్లో చిరుస్థాయిగా. లవ్‌యూ బాస్. హ్యాపీ బర్త్‌డే అంటూ దర్శకుడు హరీశ్ శంకర్ తెలిపారు. నేను చూసిన మొదటి హీరో మా మామయ్య. ఆయన జీవితం నాకు ఆదర్శం. మామ చేతి నడకే ఈ రోజు నా పయనం. ఆయన నేర్పిన నడవడికే ఓ జీవిత పాఠం. మామయ్యే నా సర్వస్వం. కష్టమైనా, సుఖమైనా.. ఆయన తోడుంటే అదే కొండంత ధైర్యం. మామయ్య మాటే నాకు శాసనం. ఎప్పటికీ ఆయనే నా



బలం. మీ మెగాస్టార్.. మన మెగాస్టార్.. నా ముద్దుల మామయ్య చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు అని సాయి దుర్గా తేజ్ తెలిపారు. మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు. విశ్వంభర గ్లింప్స్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని నారా రోహిత్ పేర్కొన్నారు. సెన్సేషన్‌కు 70 ఏళ్లు.. కాలం గడుస్తున్నకొద్దీ మీపై ప్రేమ ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుంది. నాలాంటి మిలియన్ల మందిలో స్ఫూర్తి నింపినందుకు కృతజ్ఞతలు సర్ అంటూ తేజ సజ్జా అభిమానం చాటుకున్నారు ఇండియన్ సినిమా గాడ్ ఫాదర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ సినీ ప్రయాణం ఎంతోమందికి ఆదర్శం. మీ ఎనర్జీ ఓ అద్భుతం. మీ తదుపరి సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని మంచు మనోజ్ అన్నారు.





## మన శంకర వరప్రసాద్ గారు...

# పండగకి వస్తున్నారు.

మెగా157 మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు



మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకులు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు చేస్తున్నారు. ఈ సంద ర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమ స్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్ చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరో జు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరమూ! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తు న్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యా గ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.



## బాలయ్య ఎనర్జీకి

# ఫిదా అవ్వాల్సిందే

### అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి

నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడిరచారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడిరచిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.